

# రమణ మౌనము

# రమణ

# మౌనము

# రమణ

## మౌనము

మౌనం అన్ని సద్గుణాలలో ఉత్తమమైన సద్గుణము. ఇది ఆధ్యాత్మిక స్థితికి దారి తీసే ఉత్తమ మార్గము భౌతిక చింతనతో విసిగిపోయిన వారికి సర్వోత్తమ మార్గము. మౌనము అంతర్గత సంఘర్షణను దూరం చేస్తుంది. నిర్మల శాంతిని అందిస్తుంది. మౌనమనే గొప్ప ఆయుధంతో ఎందరో ఋషులు, యోగులు, దివ్య పురుషులు సద్గతిని పొందారు.

మౌనంలో ఉన్న దివ్యపురుషుల ముఖవర్చస్సులో అనిర్వచనీయమైన తేజస్సు వుట్టిపడుతుంది. వారి అమృతవాక్కులు పరితపించే భక్తుల హృదయాలను కదలింపజేస్తాయి. వారు నివసించే ప్రాంగణములు నిశ్శబ్ధంగా దివ్యక్షేత్రాలను మరిపింపజేస్తాయి.

సంగీతం నిశ్శబ్ధంలోంచి, మౌనంలోంచి పుట్టుకొచ్చినదే. కాని రాగాలతో భగవంతుని మెప్పుపొందిన వారికన్నా, మౌనంద్వారానే భగవంతుని

కదిలించినవారి సంఘటనలే ఎక్కువని మన పురాణ గాథలు వక్కాణిస్తున్నాయి. ఇప్పటికి ఎందరో యోగులు, ఋషులు, హిమాలయాలలో, దండకారణ్యంలలో మౌనంగా, అచంచల భక్తితో దివ్యత్వంలో మునిగితేలు తున్నారు. ఒంటరి జీవనము దైవసన్నిధి జీవనమని, సంఘజీవనము భౌతిక జీవనమని పెద్దలు చెబుతారు. భౌతిక సమస్యలను హతమార్చేదే మౌనం. దివ్యత్వానికి మార్గాన్ని చూపేదే మౌనము. మౌనము నిశ్చలత్వానికి నిర్మలత్వానికి నిచ్చనవేస్తుంది. అస్థిరమైన కాంతికన్న, వాయువుకన్న స్థిరత్వాన్నిచ్చే మౌనమే ఉత్తమోత్తమమైనది. మౌనంతో దివ్యత్వాన్ని పొంది భక్తకోటికి మోక్షమార్గాన్ని అందించిన దివ్యపురుషుడు, కారణ జన్ముడు రమణ భగవాన్.

బుద్ధుడు కరుణతో, రామకృష్ణుడు భక్తితో, రమణుడు మౌనంతో భక్తకోటిని దైవచింతనవైపుకు నడిపించారు.

రమణ భగవాన్ జీవితం మౌనంగానే గడిచింది. ఒంటరి జీవితాన్ని ఆయన ఎక్కువ ఇష్టపడేవారు. ఆయన మౌనమే ఆయన శిష్యకోటిని ప్రభావితం చేసింది

భగవంతుని భాష మౌనమే. తర్కవితర్కాలలో జీవించే అహంకారులకు ఆయన మౌనమే ధీటైన సమాధానము. మాటలతో చమత్కారాలతో, పాండిత్యంతో విర్రవీగే ప్రవక్తలకు ఆయన మౌనభాషే పరివర్తనను తీసుకొచ్చింది. భౌతిక జీవన గమనంలో విసిగిపోయిన వారికి ఆయన నిర్లిప్తజీవనమే ఆధ్యాత్మిక జీవితంవైపు చైతన్య పరిచింది.

పవిత్ర జీవనగమనానికి మౌనమే ఉత్తమ మార్గము. అన్ని మతాలు మౌనానికి పెద్దపీట వేసాయి. ఎగిరిపడే కెరటాలలాగ ఆశానిరాశల మధ్య నలిగిపోయే ఈ మనస్సుకు ఊరటనిచ్చేదే మౌనము.

అంతర మదనాన్ని చైతన్య పరిచేదే మౌనము. మౌనంలో అంతరాత్మ నివసిస్తుంది. అంతరమదనంలో నేను నాది అనే భావన దూరమైపోతుంది. దేహము నేను కాదు ఆత్మాగతమైన నేను మాత్రమే నిజమైన నేనుగా వ్యక్తమవుతుంది. ఈ జీవిత సత్యాన్ని అందించి జీవించివుండగా మరణానుభూతిపొందిన ఏకైక కారణజన్ముడు శ్రీ రమణ భగవాన్.

ఆధ్యాత్మిక జీవితం గడిపేవారంతా మౌనంగానే ఉంటారు. వారిలో రాగద్వేషాలు మచ్చుకైనా కానరావు. ప్రతి చిన్న విషయానికి స్పందించే స్వభావము కాదు వారిది. వారు నిండు ప్రేమతో, మౌనంతో జీవిస్తూ విశ్వశాంతి నందిస్తారు. వారి అమృత వాక్కులు భక్తకోటికి మోక్షాన్ని అందిస్తాయి. మాటల కన్నా మౌనమే గొప్పది. మాటలతో చేసే జపంకన్నా మౌనంతో చేసే జపమే ఉన్నతమైనది.

భక్తులు పెరుగుతూ, భక్తి పలచపడుతున్న ఈ తరం భక్తులకు రమణుని తర్వాత ఆధ్యాత్మిక చింతన అందిస్తూ, మోక్షకాములను చేస్తున్న పరమపవిత్రుడు విశ్వశాంతి కాముడు, సిద్ధపరుషుడు శ్రీశ్రీ సద్గురు నాన్నగారు ఆయన మౌనంతో కంటి చూపుతో కదిలించే హృదయం స్పందన అనిర్వచనీయంము. అది అశ్వాదించలేని జీవితము వ్యర్థము.

ఆయన అమృతవాక్కులు కర్మబంధాల నుండి విడిపించి మోక్షాను భవం అందిస్తున్నాయి. ఆయనకు హద్దులు లేని ఓర్పు ఉన్నది. ఆయన నీడలో మనం పవిత్రులవుదాము.

ఓం

శాంతి

Living in the silent voice,
I am no longer "I"

Living in the silent voice,
I am at last at peace.

Living in the silent voice,
I am at last erased.

కోసూరు సుందర రామరాజు
పోడూరు



# నాన్నగారు